ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 12-2-2026
పేజీలు : 5

## దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను
# జయప్రదం చేయండి

సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్
(ఎస్ఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి టీ ఎల్ రవి

4



# డ్రగ్స్ మత్తులో యువత

వరంగల్, డిసెంబర్ 28 : దేశవ్యాప్తంగా యువతను కబళిస్తున్న అతిపెద్ద ముప్పుగా డ్రగ్స్ మారుతున్నాయి. ఒకప్పుడు అంచులకే పరిమితమైన మత్తు పదార్థాలు నేడు పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా విద్యార్థుల జీవితాల్లోకి చొచ్చుకొస్తున్నాయి. చదువు, ఉద్యోగం, లక్ష్యాలు అనే మాటలు వెనక్కి నెట్టబడుతూ, క్షణిక ఆనందం పేరుతో యువత తమ భవిష్యత్తును తామే కాల్చుకుంటున్న దృశ్యం సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. డ్రగ్స్ బారిన పడుతున్న యువతలో ఎక్కువ మంది మొదటిసారి మత్తును "ట్రై చేయడమే" అని భావిస్తున్నారు. స్నేహితుల ఒత్తిడి, పార్టీల సంస్కృతి, సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు గ్లామర్‌ఇవన్నీ కలిసి మత్తు పదార్థాలను సాధారణ విషయంలా చూపిస్తున్నాయి. ఒకసారి అలవాటు పట్టిన తర్వాత బయటపడటం ఎంత కష్టమో అనుభవించే వరకు ఎవరికీ అర్థం కావడం లేదు.ఈ మత్తు వ్యసనం వ్యక్తిగత సమస్యగా మాత్రమే మిగలడం లేదు. కుటుంబాలను చీల్చేస్తోంది, చదువులను మధ్యలో ఆపేస్తోంది, నేరాలకు దారి తీస్తోంది. డ్రగ్స్ కోసం డబ్బు అవసరమై చిన్న చిన్న తప్పులు, ఆపై పెద్ద నేరాలు జరిగే పరిస్థితులు పెరుగుతున్నాయి. యువత చేతుల్లో డ్రగ్స్ ఉంటే, సమాజం చేతుల్లో భద్రత ఉండదన్న భయానక వాస్తవం నేడు స్పష్టంగా కనిపిస్తోంది.



## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ములుగు జిల్లా మున్సిపాలిటీకి మొదటిసారిగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పోలింగ్ ప్రక్రియ సమర్థ వంతంగా నిర్వహించామని తెలిపారు.

మిగతా 3లో...



# హరిత పోలింగ్ కేంద్రాలతో ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగ

## పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ సత్య శారదా దేవి

**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :**
మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణహిత పోలింగ్ కేంద్రాలను బుధవారం వర్ధన్నపేట పట్టణంలో ఆమె స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ఆకట్టుకుంది. ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక అవగాహన బోర్డులు ఏర్పాటు చేయగా, ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించారు. ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజలు ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి



ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు ఓటు రిస్ట్ బ్యాండ్ అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓటింగ్ ప్రక్రియను మరి ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తుపై మన బాధ్యత కూడా అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెస్ నెట్వర్క్,ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణి




**పర్వతగిరి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలకేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఎంఈఓ బిక్షపతి అధ్యక్షత చెస్ నెట్వర్క్ గ్లోబల్,ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫౌండర్ మరియు ఆర్గనైజర్ కొదాటి సుధీర్ కెనడ మరియుప్రతిమ ఫౌండేషన్ డాక్టర్ హరిణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డ్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బోయినపల్లి హరిణి మాట్లాడుతా చదరంగం ఆరోగ్యకరమైన ఆట అని, సరైన నిర్ణయాలు తీసుకోవడం లాంటి మెలకువలను ఈ ఆట నేర్పుతుందని, క్రమశిక్షణను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్నారైలు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కొడాటి సుధీర్ మాట్లాడుతాఈరోజుల్లో చాలామంది పిల్లలు హానికరమైన సెల్,డిజిటల్ ఆకర్షణలకు బానిసలు అవుతున్న క్రమంలో చెస్ ఆట పట్ల ఆసక్తిని పెంపొందింప చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల లో ఆలోచన, మెలకువలు పెంచాలని పేర్కొన్నానరు, చెస్ ఆట ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె నవీన్ కుమార్, ఏనుగల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గాయపులింగారెడ్డి, వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,వెనిశెట్టి రాజన్న, డాక్టర్ ఏ విజయ్ కుమార్ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, గంప అశోక్ కుమార్ రీటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మామిడి తోరణాలతో వెల్కమ్ పలుకుతున్న పోలింగ్ కేంద్రం

## -నర్సంపేట లో మున్సిపల్ ఎన్నికల సందడి

**నర్సంపేట ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**
నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల ఉత్సాహం వెల్లివిరుస్తోంది. తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు నర్సంపేట వాసులు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే ఈసారి పోలింగ్ కేంద్రాలు కేవలం ఓటింగ్ బూత్‌ల్లా కాకుండా, ఏదో శుభకార్యం జరుగుతున్న వేదికల్లా కనిపిస్తున్నాయి. అధికారులు పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, అరటి, కొబ్బరి మట్టలతో సంప్రదాయబద్ధంగా అలంకరించారు. పచ్చని తోరణాల మధ్య ఓటు వేయడానికి వచ్చిన ప్రజలతో పోలింగ్ కేంద్రాలన్నీ కళకళలాడుతున్నాయి. ఈ ఆహ్లాదకరమైన వాతావరణం ఓటర్లలో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఇక ఓటు వేసిన తర్వాత వేలికి ఉన్న సిరా గుర్తును చూసుకుని మురిసిపోవడమే




కాదు..ఆజ్ఞాపకాన్ని పదిలపరుచుకునేందుకు ప్రత్యేకంగా 'సెల్ఫీ పాయింట్లు' ఏర్పాటు చేశారు. ఓటు హక్కు వినియోగించుకున్న యువత, మహిళలు ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య పండుగలో తాము కూడా భాగస్వాములయ్యామని గర్వంగా చెబుతున్నారు. మొత్తానికి నర్సంపేటలో పోలింగ్ సరళి ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగుతోంది. ఒకవైపు సాంప్రదాయ అలంకరణలు, మరోవైపు సెల్ఫీ పాయింట్ల సందడితో ఎన్నికల ప్రక్రియ ఓ పండుగలా మారింది. సాయంత్రం వరకు ఇదే జోష్ కొనసాగిందని పలువురు చర్చించుకుంటున్నారు.

# పర్యావరణ హిత మోడల్, గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

## - శివకుమార్ నాయుడు

**నర్సంపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**
నర్సంపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణ హిత మోడల్ పోలింగ్ స్టేషన్ గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.ు

# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ చీదురు శంకర్



**పర్వతగిరి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**
మండలకేంద్రంలోని పర్వతాల శివాలయంలో జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు అన్ని రకాల ఏర్పాటు కార్యక్రమాలను స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ రఘు పారిశుధ్య కార్యక్రమాలను జంగిల్ కటింగ్ వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటు తోపాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రాజు, వార్డు మెంబర్ హరీష్ నాయక్, దొడ్డ శ్రీనివాస్, వేణుగోపాల్ విద్యుత్ సిబ్బంది బీఖ్య నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు యూరియాాందండి

**పలిమేల ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని రైతులు ఫెర్టిలైజర్ యాప్ ను వినియోగించుకోని యూరియా బస్తాలు పొందాలని బుధవారం రోజున మండల వ్యవసాయశాఖ అధికారి సంపత్ తెలిపారు. మండల కేంద్రం లోని పిఏసిఎస్ సెల్ పాయింట్ ద్వారా యూరియా నమోదు చేసుకున్న రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడం తో పాటు రైతు మొత్తం సాగు భూమి పంటల వివరాలు ఆధారంగా యాప్ లో నమోదు చేసుకొని యూరియా బస్తాలు తీసుకోవాలని ఇకనుంచి యూరియా తీసుకొని పత్తి రైతులు తప్పనిసరిగా ఫెర్టిలైజర్ యాప్ తో స్లాట్ బుక్ చేసుకొని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దందేర రాజేందర్, ఎఇఓ శరత్, కుమ్మరి మల్లయ్య, చెన్నూరి వెంకట్, చెన్నూరి లక్ష్మణ్ మరియు పలువులు రైతుల పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ 80.66 శాతం ఓటింగ్ నమోదు

## ఓటింగుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ధన్యవాదములు తెలిపారు.
ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించారని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా జరిగిందన్నారు.
కాగా జిల్లాలో 80.66 శాతం పోలింగ్ జరిగింది. జనగామ మున్సిపాలిటీలో 79.06 శాతం, స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీలో 84.47 శాతం ఓటింగ్ నమోదయింది.
మొత్తం 80.66 ఓటు శాతం జిల్లాలో నమోదయింది.

# ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్



**భూపాలపల్లి టౌన్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 8వ వార్డులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వెళ్లిన ఆయన, ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పిప్పాల రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 8వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోతుకు రామ సమ్మయ్య గారికి విశేష మద్దతు అందిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా నిర్వహిస్తున్న అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అదేవిధంగా, 8వ వార్డు ప్రజలందరికీ ఆయనహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందించే నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని పిప్పాల రాజేందర్ గారు పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి టీ ఎల్ రవి




**కన్నాయిగూడెం, ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ (ఎస్ఎఫ్ఐ )జిల్లా కార్యదర్శి టీ ఎల్ రవి పిలుపునిచ్చారు. బుధవారం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావిరి సుధాకర్ టీఎల్ రవి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక చట్టాలు హక్కులను హరించారని ఆరోపించారు. దీంతో కనీస వేతన చట్టం, సామాజిక భద్రత, సమ్మె చేసుకునే హక్కు, సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి, వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని, రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డి దారిన తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని, ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా రూ 25 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరం చిరంజీవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కర్నే లాజర్, కార్మిక సంఘం నాయకులు నంద, మహేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లపు సారంగం మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం పరిధిలోని రామారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన బెల్లపు ఎల్లమ్మ కుమారుడు బెల్లపు సారంగం భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు.ఎమ్మెల్యే నాగరాజు వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, నాయకులు పోశాల వెంకన్న, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్, కత్తి సుధీర్ గౌడ్, తో పాటు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఐఎఫ్ఎస్ అధికారి పూజలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి11:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఐఎఫ్ఎస్ ప్రొబిషనరీ చంద్ర ప్రకాష్ సింగాల్ బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నిరుపేద అమ్మాయి వివాహానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబుధవారం నిరుపేద కుటుంబనికి చెందిన ఎర్రుల వెంకటసాయిలు కూతురు వివాహానికి రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం ను సహాయం చేసినారు. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్ వార్డ్ మెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లాస్వామి, చిర్ర బిక్షపతి, బాధ సుధాకర్,స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరికం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహాముత్తారం,ఫిబ్రవరి 11. ప్రజాజ్యోతి:** ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు పోలారం గ్రామానికి చెందిన వేల్పుల కమల సంవత్సరిక కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఏనుగు మౌనిక రాజేందర్ పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ముగిసిన పుర పోలింగ్

**86.23% పోలింగ్ నమోదు**

**అక్కడక్కడ ఘర్షణ వాతావరణం**

**రేపు ఓట్ల లెక్కింపు. తేలనున్న అభ్యర్థుల భవితత్వం**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు రెండవ సాధారణ ఎన్నికల పోలింగ్ బుధవారం కొన్ని చేదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్ర 5 గంటల వరకు పోలింగ్ సాగింది. ఆయా వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 12 వార్డులకు పోలింగ్ నిర్వహించగా, మొత్తం 86. 23% పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. రేపు ఓట్లలెక్కింపు జరగనుంది. **అక్కడక్కడ ఘర్షణ వాతావరణం:**వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుండి ప్రశాంతంగా ప్రారంభించినప్పటికీ కొన్ని వార్డులలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తతలు నమోదయ్యాయి. ప్రధాన పార్టీల మధ్య వాగ్వాదాలు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. రాజకీయ పార్టీ నేతలుపోలీసులతో వాగ్వాదానికి దిగారు.**రేపు ఓట్ల లెక్కింపు:**వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలిపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు వారం రోజులపాటు ప్రచారం చేశాయి. ప్రధాన పార్టీలు ఒకరి మీద ఒకరు విమర్శలు, పార్టీల వ్యూహాలు, హామీలు అన్ని గమనించిన ఓటర్లు తమ నిర్ణయాన్ని,అభ్యర్థుల అదృష్టాన్ని ఓటు రూపంలో బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. 13 తారీకు ఓటర్లు ఎవరికి పట్టం కట్టారు తేలనుంది.




# పైడి కాలువ ద్వారా సాగునీరు అందేలా చూస్తాం

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి11:** పెద్దమ్మ కుంట ఆయకట్టు రైతులకు పైడి కాలువ ద్వారా సాగు నీరు అందేలా చూస్తామని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. పెద్దమ్మ కుంట ఆయకట్టు పంట పొలాలకు పైడి కాలువ ద్వారా నీరందకపోవడంతో కాలువకు మరమ్మతులు చేపట్టారు. మరమ్మతు పనులను బుధవారం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ లు సహకారంతో పైడి కాల్వకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని రైతులకు పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు అందేలా చూస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# ములుగులో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**- బ్యాలెట్ బాక్స్ లకు భద్రతగా సాయుధ బలగాలు**

**- స్ట్రాంగ్ రూమ్ భద్రతను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**


**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కేకన్ సుధీర్ రామ్ నాథ్ విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ స్వయంగా ములుగు లోని అన్ని పోలింగ్ కేంద్రాలను భౌతికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి రూట్ మొబైల్ పార్టీలు ఆర్మడ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.స్ట్రాంగ్ రూం ప్రాంగణంలో



ముఖ్య ప్రాంతాల్లో సాయుధగార్డులు, రూఫ్‌టాప్ ఆర్మడ్ పార్టీలు నియమించి 24 గంటల ఓట్ల లెక్కింపు వరకు పహారా ఏర్పాటు చేశారు.ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపాలిటీఎన్నికలువిజయవంతంగా,శాంతియుతవాతావరణం లో పూర్తయ్యాయి.

# చిన్నారి అక్షయను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ - జీవిత దంపతుల కుమార్తె అక్షయ నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ వేడుక బుధవారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా హాజరైన స్థానిక కాంగ్రెస్ నాయకులు చిన్నారిని దీవించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, నాయకులు బాధవత్ పెద్ద వీరు, బోనగిరి స్వామి, వార్డు సభ్యులు ఒంటరి రాజు, ఇస్లావత్ స్వరూప వీరు, ఈర్ల శ్రీను, భూక్య రాజేందర్, ఇస్లావత్ ఈర్యా నాయక్, తేజవత్ శివ, కరెడ్ల శివ, కక్కేర్ల మధు



గౌడ్, ఇస్లావత్ రాంచంద్రు, పులిశెరు వెంకటేష్, బాధవత్ వెంకన్న, రవి, తేజవత్ స్వామి, గొడిషాల రాజు, ప్రసాద్, రవీందర్, రాజేష్, హేమ నాయక్, గోనియా లచ్చిరాం, రమేష్, బాలు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు నూతన మున్సిపాలిటీలో వార్డు నెంబర్ 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తి వంతమైందని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు.ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00



గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్నిసౌకర్యాలుకల్పించడం జరిగిందన్నారు.దివ్యాంగులు,వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు.ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లో అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి11:** హనుమకొండ శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో హాస్పిటల్ కోఆర్డినేటర్ ఆర్ గుంషావలి ఆప్తమాలజిస్ట్ కె అమూల్య క్లస్టర్ రూపాదేవి ల పర్యవేక్షణలో మొత్తం72 నందికి కంటి పరీక్షలు నిర్వహించారు 27 మందికి ఆపరేషన్ అవసరమని వారు తెలిపారు.కళ్లద్దాలు తీసుకునే వారు30 మంది నార్మల్ చెకప్ 15 మందికి నిర్వహించినట్లు



సిబ్బంది తెలిపారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ములుగు జిల్లా మున్సిపాలిటీకి మొదటిసారిగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పోలింగ్ ప్రక్రియ సమర్థ వంతంగా నిర్వహించామని తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని,వాటిని వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ)సంపత్ రావు,ఈడిఎం దేవేందర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**-సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు**

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -11 (ప్రజాజ్యోతి) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోనిఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి..



అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 64 లక్షల 53 వేల 356 రూపాయలు15వ ఆర్థిక నిధులు మంజూరు

**ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి-ఎం పి ఓ . హరీఫ్ మహమ్మద్**

కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 64 లక్షల 53 వేల 356 రూపాయలు. 15వ ఆర్థిక నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. ఎంపిఓ మహమ్మద్ ఆరిఫ్ లు మంగళవారం రోజున తెలిపారు .ఇందులో శ్రీరాంపూర్ మండల కేంద్రానికి 9 లక్షల 1852 రూపాయలు. అంకంపల్లె .1 లక్ష 43 వేల 77 రూపాయలు ఆరేపల్లి 1లక్ష 12, వేల 106 రూపాయలు .ఆశన్న పల్లె 1 లక్ష 17వేల 752 రూపాయలు. చిన్న రాతుపల్లి. 1, లక్ష 19 వేల 365 రూపాయలు. ఇదిలాపూర్ 1 లక్ష 56వేల 949 రూపాయలు. గంగారం 5లక్షల 64 వేల 564 రూపాయలు .ఇప్పలపల్లి .92 వేల 911 రూపాయలు. జాఫర్ఖాన్పేట్ 1 లక్ష 33 వేల 940 రూపాయలు. కిస్టంపేట్ రెండులక్షల 43 వేల 247 రూపాయలు కూనారం 5 లక్షల 1 ఒక వెయ్యి.8



17రూపాయలు .లక్ష్మి పూర్. 81 వేల 613 రూపాయలు మడిపల్లి 66 వేల 780 రూపాయలు .మడిపల్లి కాలనీ. 92, వేల 105 రూపాయలు .మల్యాల. 3లక్షల 62 వేల 289 రూపాయలు .మంగపేట్. 2లక్షల 69 వేల 824రూపాయలు. మీర్జంపేట్. 3 లక్షల18, వేల253 రూపాయలు. మొట్లపల్లి .2 లక్షల77 వేల 319 రూపాయలు .పందిళ్ళ 2 లక్షల 12 వేల 778 రూపాయలు .పెద్దంపేట్ 1 లక్ష,5 వేల70 రూపాయలు. పెద్ద రాతు పల్లి 1 లక్ష 44, వేల.851 రూపాయలు. పెగడపల్లి .6 లక్షల 12 వేల240 రూపాయలు. తారుపల్లి. 2 లక్షల 32 వేల. 765 రూపాయలు. వెన్నంపల్లి 5 లక్షల 89 వేల 889 రూపాయలు ..మొత్తం 64 లక్షల 53 వేల 356 రూపాయలు మంజూరైనట్లు వారు వివరించారు.

# ఈవి శ్రీనివాసరావుకు ఘనంగా సన్మానం

**హనుమకొండ జిల్లా**



ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ములుగు మునిసిపల్ ఎన్నికల కోఆర్డినేటర్గా బాధ్యతలు నిర్వహించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఇవి శ్రీనివాసరావును మంత్రి ధనసరి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఘనంగా సన్మానించారు. సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సమన్వయం, కృషి, పట్టుదల తో ఘనవిజయం సాధిస్తుందని తెలియజేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -11 (ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**- బీర్ పూర్ ఆలయ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి భక్తుల డిమాండ్**

**- స్పందించిన ఆలయ అధికారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు**

**- గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న బంగారము, వెండి ఆభరణాలకు సంబంధించి వివరాలు తేల్చలేదు**

**- ఈ బంగారాము, వెండి, ఎన్ని సంవత్సరములకు సంబంధించిన వివరాలు, గడిచిన సంవత్సరం నుండి ఆలయానికి సంబంధించిన వివరాలు కూడా తెలియజేయాలని భక్తుల విజ్ఞప్తి.**

బీర్ పూర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ఆస్తుల రక్షణ మరియు పారదర్శకతపై భక్తుల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోంది. ఆలయానికి సంబంధించిన బంగారం, వెండి ఆభరణాల వివరాలపై అధికారులు తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. 'ప్రజా జ్యోతి' దినపత్రికలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఆలయ నిల్వలపై చర్చ మొదలైంది. 11-02-2026 నాటికి ఉన్న అధికారిక నిల్వల **వివరాలు ఇవే:**ఆలయ రికార్డుల ప్రకారం ప్రస్తుతం ఉన్న ఆభరణాల స్థితిగతులు

ఈ **క్రింది విధంగా ఉన్నాయి :** క్రమ సంఖ్య వివరములు బంగారం తూకం (కేజీ-గ్రా-మిల్లీ) వెండి తూకం (కేజీ-గ్రా-మిల్లీ)1 అర్చకుల స్వాధీనంలో (ఆలయంలో) ఉన్నవి 0-032-500 21-307-0002 బ్యాంక్ లాకర్లో భద్రపరిచినవి0-271-170 27-534-736మొత్తం దేవస్థాన నిల్వలు 0-303-670 48-841-736**మొత్తం నిల్వలు:బంగారం:** 303.670 గ్రాములు.**వెండి:** 48 కేజీల 841 గ్రాముల 736 మిల్లీగ్రాములు.**భక్తుల ఆవేదన:**స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆభరణాలు సురక్షితంగా ఉన్నాయా